VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

706866

విశాలాంధ్ర చందా వివరాలు

	సకింబాద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 1-50	రు. 6-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరములకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

ఉక్కు కంటే శక్తవైన లోహం

న్యూఢిల్లీ, మార్చి 30

ఒక వక్షపు ఆర్మీ నుండి ఉక్కు కంటే శక్తవైన లోహాన్ని కనుగొనటం జరిగింది. ఇది ఉక్కుకంటే గట్టిగా ఉండడమేకాక 1800 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతవరకు తన పటిష్ఠతను కోల్పోదు. ఉక్కు అంటుకుంటే కొంతసేపటికి ఉష్ణంలో కూడా కరిగిపోతుంది. ఈ కొత్త లోహంలో గట్టి పళకాలు యంత్రాలు, పీపాలు చేసుకోవచ్చు.

కంపుటి 24 పంచిక 350 | విజయవాడ 31—3—75 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

ఇదీలోకం

ఇదే, మా ప్రాంతానికి ఉన్నత పాఠశాల.

ఫైజల్ హంతకుడు ఉన్మాది కాదు

సౌదీ అరేబియా హోం మంత్రి ప్రకటన

రియాద్, మార్చి 30

సౌదీ అరేబియారాజు ఫైజల్‌ను హత్యచేసిన ప్రిన్స్ ముసైద్ ఉన్మాదికాదనీ, మానసికంగా ఆరోగ్యవంతుడేనని అందుకే అయనను ఇస్లామిక్ శిక్షణం ప్రకారం శిక్షించటం జరుగుతుందని సౌదీ అరేబియా హోంమంత్రి ప్రిన్స్ నాయెఫ్‌బిన్ అబ్దుల్ అజీజ్ నేడు అన్నారు.

ఇస్లామిక్ శిక్షణం ప్రకారం హంతకులను బహిరంగ శిరచ్ఛేదం శిక్షగా వుంది. ఈ శిక్ష ప్రిన్స్ ముసైద్‌కు తప్పదని న్యాయ నిపుణులు బాధిస్తున్నారు.

75 ఖరీఫ్ పంటకు ముందుగానే ఎరువులు

విజయవాడ, మార్చి 31

1975 ఖరీఫ్ పంటకు ముందుగానే ఎకరానికి 14 కిలోల నత్రజని ఇన్వాలని జిల్లాస్థాయి ఎడువుల కమిటీ నిర్ణయించింది.

చెరకు ఉత్పత్తి దార్లకు ఇప్పటివరకూ ఎకరానికి 40 కిలోల పైగా సరఫరా చేసిన నత్రజని కాక అదనంగా మరి 8 కిలోల నత్రజని, ఇతర పంటలకు ఎకరానికి 20 కిలోల నత్రజని సరఫరా చేయాలని కూడా కమిటీ నిర్ణయించింది.

రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకునే కార్డుల ద్వారా అయా సహకార సంఘాలందు ఎరువులు పొందాలని జిల్లా కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో కోరారు.

గ్రామాలలో సంపన్నచేసిన సహకార సంఘాలద్వారా రైతులకు ఎరువులు సరఫరా చేసే పద్ధతిని శివయ్యలోకూడా కొనసాగించాలని జిల్లా ఎడువుల కమిటీ సమావేశం నిర్ణయించింది.

మచిలీపట్నంలో నిన్న జరిగిన ఈ సమావేశానికి జిల్లాకలెక్టర్ శ్రీ వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఉపకులపతుల పేరుతోనున్న ఎరువులు ఈ ఏడాది జనవరి మాసాంతానికి 1,76[illegible] టన్నులయ్యాయి. ప్రైవేటు డీలర్ సుంకి పేరుతోనున్న మొత్తం ఎరువులన్నీ గ్రామాలలో సహకార సంఘాలు నడిపేయడం జరిగింది. (పి. పి.) చెప్తున్నారు.

క్విన్నాన్ దిశగా విముక్తి దళాల పురోగమనం

ఇప్పటికే ఒకలక్ష కీలుబొమ్మ సైనికుల హతం

సైగాన్, మార్చి 30

దక్షిణ వియత్నాంలో రెండవ పెద్దనగరమైన దానాంగ్‌ను వారియ విముక్తి దళాలు స్వాధీనం చేసుకొని మూడవ పెద్దనగరమైన క్విన్నాన్‌దిశగా పురోగమిస్తున్నాయి.

ఇప్పటికి దక్షిణ వియత్నాం కీలుబొమ్మ సైన్యంలో ఒక లక్షమంది హతమయ్యారు. తలదాచుకున్న వారి సంఖ్య మొత్తం సైన్యంలో 10 శాతం వుంటుంది.

కొద్దిరోజుల క్రిందట విలువచేసే సైనిక పరికరాలు, దానాంగ్ విమానాశ్రయం యధాతథంగా విముక్తి దళాలు చేజిక్కించుకున్నాయి.

దానాంగ్ జనాభా 5 లక్షలు. క్విన్నాన్ జనాభా రెండు లక్షలకుపైగా వుంది. క్విన్నాన్ దానాంగ్ మాదిరిగానే ఒకప్పుడు అమెరికా ప్రధాన సైనిక కేంద్రాలలో ఒకటి. రేవు నగరం కూడా దానాంగ్‌కు 280 కిలోమీటర్ల దక్షిణంగా ఉంటుంది.

దానాంగ్‌లో విముక్తిసేనలు ప్రవేశించగానే కీలుబొమ్మ ప్రభుత్వ సైనికులు అధిక భాగం తిరుగుబాటు చేశారని, విముక్తి సేనలకు సాగతమివ్వటానికి ప్రజలు వీధులలోకి ఉప్పెనలవచ్చి నడవటం మొదలైనదని హోనోయ్ రేడియో తెలిపింది.

కొల్పులవిరమణ ప్రతిపాదన

దక్షిణ వియత్నాంలోని కీలుబొమ్మ ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రతిపాదించిందని బ్రిటిష్ వర్గాలద్వారా తెలియవచ్చింది.

అమెరికా కార్యాలయంపై తాత్కాలిక విప్లవ ప్రభుత్వ పతాకం

దానాంగ్‌లో అమెరికా అధికారులు వదిలి వెళ్లి పారిపోయిన రాయబార కార్యాలయంపై జాతీయ విముక్తియోధులు తాత్కాలిక విప్లవ ప్రభుత్వ పతాకాన్ని ఎగుర వేశారు.

దానాంగ్ పట్టణం విముక్తికి దక్షిణ వియత్నాంలోని ఉత్తర ప్రాంత మంతటనీ విముక్తి యోధులు తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. ఈ పట్టణం వద్ద అమెరికా కోటలపాలు తీవ్ర పోరాటం జరిగింది. పోరాటంలో దక్షిణ వియత్నాం సైనికులు లక్ష మంది తలపోసటమో, గాయపడటమో లేదా ఎటైనా పోవటమో జరిగింది.

అమెరికా సైన్యాధిపతిచర్చ

అమెరికా సైన్యాధిపతి వేయాండ్ సైగాన్‌కు ఈశాన్యంగావున్న నాంఖాంగ్ పట్టణానికి హడావిడిగావెళ్ళి, కేంద్ర మండలంలోని దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికులు కమాండర్లతో తర్పులు జరిపారు. సైగాన్ పరిస్థితిని స్వయంగా పరిశీలించి అధ్యక్షుడు థియుకు వివేచించేందుకు వేయాండ్ ఇక్కడకు వచ్చాడు.

మహిళలకు 25 శాతం స్థానాలు

మహిళా సదస్సు డిమాండ్

కొచ్చిన్, మార్చి 30

మహిళలకు నంచాయతీలందు స్థానాల రిజర్వేషన్ 25 శాతం స్థానాలు కేటాయించాలని అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఇక్కడ జరిగిన మహిళా సదస్సు డిమాండ్ చేసింది.

పాలెంలో సదస్సులు శ్రీమతి లీలా దామోదరమేనన్ అధ్యక్షత వహించారు.

సదస్సులో పరిపక్వం పద్ధతిని రద్దు చేయాలని, మహిళల ఉపాధికల్పన పథకం, వివాహాల చట్టంలోని లోపాలను తొలగించాలని, ఉద్యోగాలచేసే మహిళలకు హాస్టళ్ళు ఏర్పాటుచేయాలని, ప్రసూతి శిక్షణ కేంద్రాలు నెలకొల్పాలని తీర్మానించారు.

సదస్సులో కేరళ హైకోర్టు జడ్జి కుమారి జానకమ్మ, ఎర్నాకుళం జిల్లాకలెక్టరు శ్రీ ఉన్నికృష్ణన్ తదితరులు ప్రసంగించారు.

బీహారు నాయకత్వం తేలనిస్థితి

పాట్నా, మార్చి 30

బీహారు నాయకత్వంపై గవర్నర్ అనుకూలురు రెండోసారి సమావేశం కూడా ఎటువంటి నిర్ణయానికి రాకుండా పోయారు.

ఈ అంశంపై రేపిన్యూ మంత్రి శ్రీ కేదార్ పాండే మౌనం వహించడమే నిర్ణయానికి రాలేకపోవడానికి ప్రధాన కారణం.

శ్రీ గవర్నర్ అనుకూల వర్గం తరపున శ్రీ కర్పూరీఠాకూర్ పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ పాండే పద్దతుదార్లు ఎవరైనా సరే తమకు నమ్మకమేనని అన్నారు.

సమావేశానికి 25 మంది లెజిస్లేటర్లు హాజరయారు.

శ్రీ పాండే అనుకూలవర్గం శ్రీ జగదేవ్ ఒక ఇంట్లో ప్రత్యేక సమావేశం జరిపారు.

సమావేశం అనంతరం శ్రీ దైనాయక్ పత్రికల వారితో మాట్లాడుతూ ప్రస్తుతం శ్రీ ముఖ్య శ్రీ పాండేకు పేరు ఎరిగిన అనేకులున్నారని అన్ని అంశాలు పరిశీలించి తదుపరి నిర్ణయం చేయవలసి వుందని తెలిపారు.

విశాఖపట్నంలో చౌకడిపోలకు సీళ్ళు

విశాఖపట్నం, మార్చి 30

పౌర సరఫరా అధికారులు జరిపిన తనిఖీలో మూడు దొంగ రేషనింగు దుకాణాలు గమనించి వాటికి సీళ్ళు వేశారు. మూడు దుకాణాలు బియ్యం గోదాములు, చౌకధరల దుకాణాలు సీళ్ళు వేసి నట్టు తెలిపారు.

ఇంతకు ముందు కూడా రెండు మూడు జరిగాయి. డిపోల్లో ఇలాంటి పరిస్థితులు జరిగాయి.

తిరుమల కాటేజీలో శవం

తిరుపతి, మార్చి 30

తిరుమల కాటేజీలో నేటి ఉదయం శవం దర్శనమైంది. సుమారు 25 సంవత్సరాల యువకుడి శవం కనిపించింది.

ధర్మదర్శనం క్యూలో అనుమానంతో నేటి ఉదయం కాటేజీకి గదిని బద్దలుకొట్టగా శవం కనిపించింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాయిదా తీర్మానానికి స్పీకర్ తిరస్కృతి

తిరుపతి విమాన సర్వీసు నిలుపుదలపై

హైదరాబాద్, మార్చి 30

తిరుపతికి విమాన సర్వీసు నిలుపుదలపై ప్రశ్నలేవీ పెట్టకుండానే వాయిదా తీర్మానానికి నిన్న శాసనసభ స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి అనుమతి నిరాకరించారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ సమస్య కేంద్రానికి సంబంధించిందిగనుక తీర్మానాన్ని అనుమతించలేనని స్పీకర్ అన్నారు.

ఈ విషయాన్ని పబ్లిక్ సర్వీసు మంత్రి తర్వాతబదులిస్తారని ప్రభుత్వపరంగా మాటాడేందుకు ప్రయత్నాలు చేశారని, వాటికి ప్రయత్నాలు అడ్డుకున్నారని ముఖ్యమంత్రి పరిపాలనా శాఖ మంత్రి శ్రీ మర్రిచెన్నారెడ్డి వివరించారు.

మంత్రులకు శ్రీ నివర్తి ఆదేశం

సమాధానాలకు సంసిద్ధంగా వుండాలని

హైదరాబాద్, మార్చి 30

సభలో అసంతృప్తిని తగ్గించేందుకై ఎక్కువగా సంసిద్ధులైవుండాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య నిన్న మంత్రులను ఆదేశించారు.

ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై చైర్మన్ రూలింగ్ ఇస్తూ ప్రధాన ప్రశ్నకు అనుబంధంగా తలెత్తే అన్నిప్రశ్నలకు సంబంధిత మంత్రులు సూటిగా సమాధానాలు చెప్పాలన్నారు.

'పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవదీసిన శాసనసభ్యుడికి సభ్యుడికిగాని మంత్రికిగాని ప్రశ్నే లేదు. ప్రధాన ప్రశ్నకు తగిలిందిగా అనుబంధ ప్రశ్నలు వుండాలి. అలాగ ఉన్నదు అనుబంధప్రశ్నకు సమాధానం చెప్పే స్థితిలో మంత్రి వుండాలని చైర్మన్ అన్నారు.

భారత పార్లమెంటుకు సిక్కిం శాసనసభ అభినందనలు

గాంగ్‌టక్, మార్చి 30

భారత పార్లమెంటులో సిక్కిం శాసనసభ ప్రతినిధులు పాల్గొనేందుకు స్థానం కల్పించడంపట్ల సిక్కిం శాసనసభ ద్వారా సిక్కిం ప్రజలు వ్యక్తంచేసిన కోర్కెను అణచివేయడం సరిపడంగాను పార్టీకాదని కాజీలెండుప్ దోర్జీ నాయకత్వంగల సిక్కిం మంత్రివర్గం తెలియజేసింది.

1974 మే 3 వ తేదీన జరిగిన త్రైపాక్షిక సమావేశంలో, సిక్కిం ప్రతినిధులు పార్లమెంటుకు పంపించడమనే విషయాన్ని ఎవరు ఉల్లంఘించిన వీలులేనదనీ, సిక్కింలోని అందరు అధికారులు బాటికి లోబడే వుండాలనీ సిక్కింలోని ఏ వ్యక్తి స్థానంలోను వాటిని సడలించ వద్దనీ మంత్రివర్గం నిన్న ఆమోదించిన ఒక తీర్మానంలో తెలియజేసింది

భారత పార్లమెంటు ఉభయ సభలకు సభ్యులను ఎన్నుకొనే అధికారం సిక్కిం శాసనసభకు లేదు. ఒక సిక్కిం పౌరుడు కాత్మాలిక ఇంటెక్షన్ ఉత్పత్తుపై దాన్యమవుతుందని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై, సిక్కిం శాసనసభ అధికారాన్ని పరిమితంచేస్తూ రిట్ జారీ చేస్తే ఒక ఉత్పత్తి జారీచేశారు.

భారత పార్లమెంటరీ సంస్థలలో సిక్కిం ప్రజలు పాల్గొనేందుకు, భారతప్రజలతో సమిహితమవటంలో కలిగివుండేందుకు భారతప్రభుత్వం అంగీకరించినందుకు తాము ఎంతో సంతోషపాత్రంగా వుంటామని ఆ తీర్మానంలో తెలియజేశారు.

చోగ్యాల్ గత 20 సంవత్సరాలుగా, తన స్వప్రయోజనాల పాలనకు శిక్షణకు సిద్ధమవుతూ పరిపాలన సర్వహస్తాన్నాడని ప్రజల ప్రజాతంత్ర కోర్కెలను అణచివేస్తున్నారని మార్చి 26 వ తేదీన మంత్రివర్గం చోగ్యాల్‌కు పంపిన సమాధానంలో తెలియజేసింది. ప్రజాతంత్ర వ్యవస్థ నెలకొల్పే తక్షణ కూడా ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని అడ్డుకొనేదుకుచోగ్యాల్ ప్రయత్నిస్తున్నాడని ఆ తీర్మానం హెచ్చరించింది.

కాలం మారినా పోలీసు అధికార్ల దుష్ప్రవర్తన మారని దుస్థితి

ప్రజాస్వామ్య ప్రగతికి ప్రతిబంధకమని శ్రీ వై. వి. కృష్ణారావు హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 29

స్వాతంత్ర్యం వచ్చి 27 ఏళ్ళు గడిచినా పరిపాలనలో పోలీసు అధికార్ల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ప్రజాస్వామ్య మనుగడకు పోలీసు వ్యవస్థలో సమూలమైన మార్పు రావాలని శాసనమండలిలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు అన్నారు.

అ. పోలీసియేషన్ బిల్లు అనుబంధ పద్దు అనై నిన్న అయన ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవాడు పోలీసుప్రవర్తనలో మార్పురావాలనినింత గానో కోరుకున్నాడు. కానిఅలాంటిదేమీజరగ లేదు. పోలీసు అధికార్లు ప్రజలపట్ల వ్యవహరించడంలోనీసమే త్తుకునాయాన్నుపచ్చిందనని ఇక్కడి పెద్దలెవరైనా చెప్తే వారికి నమస్కరిస్తా.

దౌర్జన్యకాండ

రెండేళ్ళ క్రితం హుజూర్‌నగర్‌లో యువజన సమాజ్ కార్యకర్తలను ఎస్. ఐ. పెద్దలు లాకప్‌లో పెట్టి హింసించారు. మంచి నీళ్ళు అడిగితే మూత్రం యిచ్చారు. అతనిపై తప్పుకు మేము డిమాండ్ చేశాం. కానీ, ఏదేదంగానూ శిక్షించడం జరగలేదు. అదే ఎస్. ఐ. పెద్దలు మానాడు కామారెడ్డిలో ఉండి ప్రజా ఉద్యమాలవల్ల దాడులంగా ప్రవర్తిస్తున్నారు. ఈవిషయాన్ని శాసనసభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర ఇటీవలనే సభలో పేర్కొనారు.

గన్నవరం ఎస్. ఐ. ఒక వ్యక్తిని తెచ్చి లాకప్‌లో 15 రోజులు నిర్బంధించి మేజిస్ట్రేట్ ముందుంచలేదు కోర్కాడితే గాని దొంగాడని ఒప్పుకోలేదు. అతడు చిత్రహింసలకు గురయి చనిపోయాడు. అతని భార్య పిల్లలు పోలీసు వ్యవస్థలో పనిచేసే కమ్యూనిస్టు నమితి కార్యకర్తలని శ్రీ గొంది వెంకటేశ్వరరావుకు ఆధారాలు చెప్పింది. ఇదేయి అన్యాయం అని అడిగేందుకు వెళ్ళిన వెంకటేశ్వరరావుకు దుర్భాషలు ఎదురయ్యాయి. ఎస్. ఐ అతను మెడపట్టి గెంటి లాకప్‌లో తోసి తమ పేరాలు. ఇదే అక్రమం అని పత్రికలన్నిటికీ వారో కార్యకర్తలు అంటే అతన్నికూడా తిట్టి పెట్టడం జరిగింది. ఇదే మేము వెళ్ళినారే అక్కడి అదే గతి ఎదురయింది గదా! ఈ విషయం ముఖ్యమంత్రికి చెప్పాం. ఇంత వరకూ ఆ ఎస్. ఐ ఏ బదిలీచేయడంగాని, ఏ కారణంగా పిలవకగలేదు.

పరిశోధన పేరిట అమానుష చర్యలు

ఇక నేరపరిశోధన పేరిట పోలీసులు అనుసరించే పద్ధతులు అమానుషంగాఉంటున్నాయి. ఇవి తప్పదుపద్దమైనవి. అర్థమైనదేమిటంటే మేజిస్ట్రేట్ ముందుంచడంజరగదు లాకప్‌లో పెట్టి హింసిస్తున్నారు.

కాము చెప్పినట్టుగా కోర్టులో చెప్పాలని ప్రకటనల కోసం నిర్బంధిస్తున్నారు.

ఇటీవల కొత్తగూడెంలో ఐ. ఎస్. టి. యు. సి. కి చెందిన ఒకడ్డుడు హత్యచేయబడ్డాడు. ఈ సందర్భంలో ఎ. పి. టి. యు సి. కి ఎలాంటి సంబంధమూలేదు. అయినప్పటికీ స్థానిక ఎ. పి. టి. యు సి నాయకులు ఇండ్లలో ఇరికించబడ్డారు. వారు ఈ కేసులో లేకున్న విషయం పోలీసులకు తెలుసు. అసలు వేరస్తులను పట్టుకునే బదులు వీరిని జైల్లో ఉంచుతాం అని పోలీసులు అంటున్నారు. ఇది చాలాదారుణం.

ఈ మధ్య గుంటూరుజిల్లాలో ఒక వ్యక్తిని అరెస్టుచేసి మేజిస్ట్రేట్ ముందుంచ లేదు. ఈ విషయాన్ని అతని భార్య మేజిస్ట్రేటుకు విచారణ చేసింది. కొంత కాలం తర్వాత అతన్ని నర్సీపట్నంలో అరెస్టు చేసినట్లు చెప్పి అక్కడి మేజిస్ట్రేట్ ముందుంచారు.

అసహాయులపై వేధింపు

విశాలాంధ్ర దినపత్రిక కార్యాలయంలో కార్మికుడిని అరెస్టు చేసి కన్నెవన్ స్ట్రీట్ మింట్ ఇన్స్పెక్టరు పోలీసులు పట్టుకుని ఇంటికి తీసుకెళ్ళి అతను ప్రవర్తన ఇచ్చారు. అదే ప్రకటనను మేజిస్ట్రేట్ ముందు చేయాలన్నారు. కోర్టులో అ కార్మికుడు ముందు తన పీడనను పోలీసులు సాగించిన హింసను, నిర్బంధాన్ని గురించి చెప్పాడు.

పోలీసు వ్యవస్థ ఇంత హీనంగా, నిర్దుష్టంగా ఉంటే దీన్ని ఎందుకు పరిష్కరించడం?

జైలు ఉద్యోగుల సర్వీసులు పవిత్రమయం చేయాలి. ఇవి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో వేరుగా ఉంటున్నాయి. జైళ్ళలో నర్సిపిరులను మెరుగుపరచాలి.

జైళ్లను కాస్త బాగా నెమ్మదిగా ఉంచ

(మిగతా 3 వ పేజీలో)

కామరాజ్ పాత్రపై తమిళనాడులో జయప్రకాశ్ ఉద్యమం

విమానాయే వెళ్లండి

విజయవాడ, మార్చి 30

తమిళనాడులో శ్రీ కామరాజ్‌గారి, డి. యం. కె. గారి జరిపిన ఉద్యమాలకు జయప్రకాశ్ ఉద్యమం అయప్రకటనం కాదనీ సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ మధు దండవతే వెల్లడించారు అన్నారు.

జయప్రకాశ్ ఉద్యమం ఏడు ప్రజల పైకి రాని తెలుసుకొనడానికై తమిళనాడులో శ్రీ విమానాయే వాల్లారోజులపాటు పర్యటన జరిపిన అనంతరం ఉద్యమంలో శ్రీ కామరాజ్ చేరాలని ప్రజలు కోరుకున్నారు తెలిపారు.

ప్రజలు శ్రీ కామరాజ్ రాష్ట్రంలోనే గాక జాతీయస్థాయిలో కూడా ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించాలని కోరుకున్నారని శ్రీ కామరాజ్‌గారు దేశవ్యాపితంగా ప్రభావం తగ్గిస్తుందని అన్నారు.

ఎప్పుడు కలిసినా తర్పులు చాలా సౌహార్దంగా వుంటాయి. దర్పపియాంశాలే అనే నేడు తర్పించారు. ఇవి విషయాలు సరస్వర ప్రయోజనాల దృష్టితో చేస్తారని అన్నారు.

ఫిలిం పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి

ఆంధ్రప్రదేశ్ ఫిలిం అవార్డుల బహూకరణ సభలో ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

హైదరాబాద్, మార్చి 31

1973 లో నిర్మించబడిన తెలుగు చిత్రాలలో నూరిందిని ఆంధ్రప్రదేశ్ ఫిలిం అవార్డులను గవర్నరు శ్రీ ఓబుల్ రెడ్డి నేడు బహూకరించారు.

ఉత్తమ చిత్రంగా 'కారవ'కు బంగారు పతకం, ఆ చిత్ర దర్శకుడు శ్రీ విశ్వనాథ్‌కు రు. 10 వేలు నగదు బహూకరించబడింది.

ద్వితీయ ఉత్తమ చిత్రంగా 'అంతరాయము'కు పతకం, ఆ చిత్ర దర్శకులు శ్రీ బాపుకు రు.8 వేలు బహూకరించబడింది.

తృతీయ ఉత్తమ చిత్రంగా 'సంగీతం, సాగరం'కు కాంస్యపతకం, ఆ చిత్ర దర్శకులు శ్రీ డి. నారాయణరావుకు రు. 1000 నగదు బహూకరించబడినది.

ఉత్తమ రచనకు 'సంగీతం, సాగరం' రచయిత శ్రీ దాసరి నారాయణరావుకు రు. 1000 ద్వితీయ రచనకు 'అంతరాయము' రచయితకు రు. 500 నగదు బహుమతులు లభించాయి.

ఈ సందర్భంగా ఉత్తమ చిత్ర కళాకారులు శోభన్‌బాబు శారద, రాజబాబు జయంతి, సత్యనారాయణ, కుతలకు కూడా మొమెంటోలు బహూకరించబడ్డాయి.

గవర్నరు, ముఖ్యమంత్రి, సినీనటులతో సహా అనేకమంది వక్తలు రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి ఆవశ్యకతను పొగిడేస్తూ.

రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా వుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటిస్తూ అవార్డు మొత్తం వచ్చే సంవత్సరం పెంచబడుతుందన్నారు.

తమిళనాడు పద్ధతులో మెరుగైన చిత్రాలు తియ్యాలన్న అభిలాషను వ్యక్తం చేస్తూ, నిర్మాణ ఉద్యోగం వృద్ధిపరచ అడుగు పరిచేసుకోవాలన్నారు.

ఫిలిం అకాడెమీ కమిటీ చైర్మన్ శ్రీ గోపాలరెడ్డి సమీక్షిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో చిత్రాలు నిర్మించే నిర్మాతలు తెలుగు సంస్కృతి ప్రతిబింబించేవన్నారు.

శ్రీ అక్కినేని మాట్లాడుతూ వాగ్దానం చేసిన చిత్రాలు వినోదపన్ను మినహాయింపు పొందేలా చేయడంద్వారా 'క్వాలిటీ' చిత్రాలు నిర్మాణానికి ప్రోత్సహించాలని, ఫిలిం పరిశ్రమను పోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వంకూడా ముందుకు రావాలన్నారు.

జాతీయ అంతర్జాతీయ అవార్డు స్థాయిలో నిలబడగల 'క్వాలిటీ' చిత్రాల నిర్మాణానికి ఆర్థిక సహాయానికి దర్శకులు శ్రీ విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు.

ముందుగా రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి పూర్తిమద్దతు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

సమావేశానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి రాజ్యలక్ష్మి వందన సమర్పణ చేశారు.

ఏప్రిల్ 1 నలాన్‌నాల్ జకార్తా పయనం

నామ్‌పెన్, మార్చి 31

కాంబోడియా అధ్యక్షుడు మార్షల్ లాన్‌నాల్ ఏప్రిల్ ఒకటిన దేశంనుంచి వెళ్ళిపోతారని నేడు ప్రభుత్వ వర్గాలు ధృవపరిచాయి.

నిన్నహత్యలైన 26 మంది పౌర, సైనిక అధికారులు ఆనవలెంట వుంటారు.

లాన్‌నాల్ ప్రయాణానికి పూర్వం ఇప్పటి రంగ ప్రకటన ఏమీ వుండబోదని, అనుకున్నట్టుగా వెళ్ళిపోయిన తరువాతనే ప్రభుత్వ ప్రకటన ప్రచారం చేయబడుతుందని రాబినెట్ హోదాయంత్రి పాన్‌సోఫి అన్నారు.

భద్రతా కారణాలవల్ల లాన్‌నాల్ బయటి దేశ సమయాన్ని ప్రకటించటంలేదు మంత్రి వివరించారు. కాని అనున కాంబోడియా మంది వేరుగా జకార్తా చేరుకొని అక్కడి దాకా రాజధానిలో వుంటారని అన్నారు.

మార్షల్‌లాన్‌నాల్ స్థానాన్ని ప్రధానమంత్రి లాంగ్‌బోరెట్ ఆక్రమిస్తారు తరువాత కొత్త ప్రభుత్వంలోకి గణంలో ప్రతిపక్ష పార్టీలలోని వ్యక్తులను తీసుకుంటామని సోఫి అన్నారు. దేశంలోగల ప్రస్తుత పరిస్థితిలో ఎన్నికలను జరుపలేమని ప్రధాని అభిప్రాయపడ్డారని అయన చెప్పారు.

అమెరికా, థాయిలాండ్‌లలోని కాంబోడియా రాయబారులు దౌత్య పరంగా పదవిని వదిలి వెళ్ళాలని లాన్‌నాల్ నిర్ణయించుకొన్నారని సోఫి అన్నారు.

"నీవు రాజీనామా చేయకపోతే మేము నీకు సహాయపడతాము" అనే రకంగా వత్తిడులు వచ్చాయని అయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందానికి అస్వస్థత

గుంటూరు, మార్చి 30

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ పోపూరి బ్రహ్మానందం అస్వస్థులైన కారణంగా గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో చేరారు.

నిన్న ఉదయం నర్సరావుపేటలో అయనకు గుండెపోటు వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. అయనకు ఎక్కువ అవసరమని వైద్యులు చెప్పారు. శ్రీ బ్రహ్మానందం కోలుకుంటున్నారు.

అణు సహకారంపై భారత-కెనడా చర్చలు

అట్టావా, మార్చి 30

కెనడా ప్రధాన మంత్రి ట్రూడోకు విదేశీ వ్యవహారాలలో సహకారాన్నిచ్చిన ఇవాన్ హెచ్, కెనడా మంత్రివర్గానికి సమర్పించిన దాడి ప్రాతిపదికగా 'అణుశక్తి రంగంలో సహకారం' విషయంపై భారత్ కెనడాలమధ్య చర్చలు జరుగుతాయని విదేశాంగశాఖ ప్రతినిధి వేడిక్కడ తెలియజేశారు. దాడి పరిపాలనకు మంత్రివర్గం ఆమోదించిన విషయాన్ని భారత ప్రభుత్వానికి తెలియజేశారని, ఇక చొరవ తీసుకోవలసింది భారత ప్రభుత్వమేనని అయన అన్నారు.

మాస్కో, మార్చి 30

నిన్నహనోయి సమీపం తక్షణం వరిష్కరించాలని సోవియట్ యూనియన్, కాంగోలు నేడు సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశాయి.

అమానుషాలు

విశాలాంధ్ర దినపత్రిక కార్యాలయంలో కార్మికుడిని అరెస్టు చేసి కన్నెవన్ స్ట్రీట్ మింట్ ఇన్స్పెక్టరు పోలీసులు పట్టుకొని ఇంటికి తీసుకెళ్ళి అతను ప్రవర్తన ఇచ్చారు. అదే ప్రకటనను మేజిస్ట్రేట్ ముందు చేయాలన్నారు. కోర్టులో అ కార్మికుడు ముందు తన పీడనను పోలీసులు సాగించిన హింసను, నిర్బంధాన్ని గురించి చెప్పాడు.

పోలీసు వ్యవస్థ ఇంత హీనంగా, నిర్దుష్టంగా ఉంటే దీన్ని ఎందుకు పరిష్కరించడం?

జైలు ఉద్యోగుల సర్వీసులు పవిత్రమయం చేయాలి. ఇవి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో వేరుగా ఉంటున్నాయి. జైళ్ళలో నర్సిపిరులను మెరుగుపరచాలి.

జైళ్లను కాస్త బాగా నెమ్మదిగా ఉంచ

(మిగతా 3 వ పేజీలో)

సినిమా వైభవం

సందేశం

తెలుగు ఫిలిమ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మద్రాసు) వారు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా వివిధ కేంద్రాలలో ప్రదర్శించిన సాంస్కృతిక కవి నాదకావ్య కుసుమాన్ని చలనచిత్రంగా రూపొందించి తెలుగు ప్రజానీకానికి అందజేసిన శ్రీ పద్మనాభంగారు, శ్రీ రేఖా-మురళి ప్రొడక్షన్స్ వారు, లక్ష్మీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ వారు అభినందనీయులు

ప్రజలు తీ చిత్రాన్ని చూచి ఆనందిస్తారని విశ్వసిస్తున్నాను

(తెలుగు సెన్సార్ బోర్డు సభ్యులు)

విశాలాంధ్ర

1975 మార్చి 31 సోమవారం

ప్రభుత్వ ఎడ్వర్‌టైజ్‌మెంట్లు

దేశ భాషా పత్రికలకుగాకు డా ఇంగ్లీషు పత్రికలకు చిన్న వార్తా పత్రికలకు కాకుండా గుత్త పెట్టుబడిదారీ గొలుసు పత్రికలకు ప్రభుత్వం తన ఎడ్వర్‌టైజ్‌మెంట్ల ద్వారా అపారమైన ధనాన్ని కట్టబెడుతూంది.

వార్తా పత్రికల ఆర్థికస్థితిగతులు గురించి కేంద్ర ప్రభుత్వం నియమించిన దర్యాప్తు కమిటీ వేదిక ఈనెల మొదటి వారంలో పార్లమెంటుకు సమర్పించబడింది. ఈ నివేదిక ప్రకారం పెట్టుబడిదారీ కంపెనీలు నడిపే లాభగాటి వ్యాపారాల్లో వార్తా పత్రికల నిర్వహణ ఒక లాభసాటి వ్యాపారంగా ఉన్నదని, ఈ లాభాల్లో వార్తా పత్రిక అమ్మకంకంటే రెట్టింపైన అడ్వర్టైజ్‌మెంటు అమ్మకం, ఆదాయం ఎడ్వర్‌టైజ్‌మెంట్లద్వారా వచ్చిన ఆదాయమే అధికమనిన్నట్టు తేలింది.

63 వార్తా పత్రికలకంపెనీలు నడుపుతున్న 118 పత్రికలు 1973 లోరు 71 కోట్ల ఆదాయం పొందితే అందులో సూటికి 53.3 వంతులు ఎడ్వర్‌టైజ్‌మెంట్ల ద్వారానే సమకూరించాయి. వార్తా పత్రికలలో ఎడ్వర్‌టైజ్‌మెంట్లు సూటికి 60 వంతులు చోటు చేసుకుంటే, వార్తలు సూటికి 40 వంతులు చోటు చేసుకుంటున్నవని ఈ నివేదిక ద్వారా వెల్లడైంది.

ప్రెస్ కమిషన్ చేసిన సిఫారసుకు విరుద్ధంగా ఈ గుత్త సంస్థలు ఎడ్వర్‌టైజ్‌మెంట్లతో తమ పత్రికలను నింపి వేస్తూ అతి తక్కువగా అభ్యుదయపత్రికల్ని న్యూస్ ప్రింటును కేటాయిస్తూ వార్తలు యివ్వడానికిగాక, వ్యాపార ప్రకటనల ద్వారా లాభాలు పొందడానికి దురాశతో యోగం చేస్తున్నాయి. ఎక్కువ పేజీలుపేసి తక్కువ ధర పెట్టి చిన్న పత్రికలను దెబ్బకొట్టడానికి కూడా ఈ ఎడ్వర్‌టైజ్‌మెంట్లను గుత్త పత్రికలు ఒక ఆయుధంగా వాడుతున్నాయి.

ఇట్టి పరిస్థితుల్లో ఇంగ్లీషు పత్రికలకు, విశేషించి ఈ గుత్త పత్రికలకు ప్రభుత్వం తన ఎడ్వర్‌టైజ్‌మెంట్లను ఎక్కువగా యివ్వడం అంటే పెట్టుబడిదారీ వర్గాల లాభాలకు పోషణం చేయడమే గాక, దేశ భాషా పత్రికలు చిన్న పత్రికలు ఈ గుత్త పత్రికల పోటీకి నిలబడలేక కూలిపోయేటట్లు చేయడం తప్ప వేరుకాదు.

మరొక దారుణమేమంటే దేశ భాషా పత్రికలకు యిచ్చే రేటుకంటే ప్రభుత్వం ఇంగ్లీషు పత్రికలకు హెచ్చు రేటు యిస్తున్నది. ఒకవైపున ఎడ్వర్‌టైజ్‌మెంటు ఎక్కువ నర్క్యులేషన్ ఉన్న దేశభాషా పత్రికకు తక్కువ రేటుతో, తక్కువ నర్క్యులేషన్ ఉన్న ఇంగ్లీషు పత్రికకు ఎక్కువ రేటుతో యిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకవైపున తెలుగు భాషకు ప్రోత్సాహం యిస్తున్నట్లు చెబుతూంది. కాని అది యిచ్చే ఎడ్వర్‌టైజ్‌మెంట్లలో తెలుగు పత్రికలకు 33 శాతం, ఇంగ్లీషు పత్రికలకు 56 శాతం యిస్తూన్నది. చిన్నగా మొదలై పుట్టిన, అతి తక్కువ నర్క్యులేషన్ ఉన్న కొన్ని ఇంగ్లీషు పత్రికలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఎక్కువగా ఎడ్వర్‌టైజ్‌మెంట్లు యిచ్చి పక్షపాతం చూపుతున్నదో శాసనసభలో వెల్లడైంది.

చిత్రమేమంటే దేశంలో కరడుగట్టిన మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను బాహాటంగా పనిచేస్తూ భారతీయ అస్తిత్వానికి ద్రోహం చేస్తూన్న పత్రికలకు గుత్త పెట్టుబడి రీతి పుత్రులకు ప్రభుత్వం పెద్ద యెత్తున ఎడ్వర్‌టైజ్‌మెంట్లు యిస్తూంది. ఈ పద్ధతులు దేశంలో అభివృద్ధి నిరోధక పరిణామాలను అణగంకొట్టి ప్రతిఘాతక విష వాన్ని రెచ్చగొడుతున్న పత్రికకీ ఈ విధంగా ప్రజాధనాన్ని వీటికి ధారపోయడం దారుణం.

ప్రభుత్వం ఎడ్వర్‌టైజ్‌మెంట్లు ఎక్కువ పొందుతున్న వార్తా పత్రికలలో అనేక మోసాలు ఫోర్జరీలు చేసి పట్టు ఆరోపణలున్న వారు, పత్రికల ఆదాయం తినుకొనిరావు ఇతర అక్రమ వ్యాపారాలు చేస్తున్నట్లు అనేక సందర్భాలు జరుగుతున్నట్లు కోరులకు ఈడ్వటిసినవారు ఉండటం గమనించదగిన విషయం.

వార్తా పత్రికా రంగంలో ఎన్నో విపత్కర పరిణామాలకు దారితీస్తున్న ప్రభుత్వ ప్రస్తుత విధానాలు అడ్వర్‌టైజ్‌మెంట్ల పద్ధతులు సమూలంగా మార్చి వేయడం అవసరం.

వరంగల్ చుట్టుపక్కల బావులలో నీటి ఎద్దడి

భద్రాచలం, మార్చి 30

ఖమ్మం జిల్లా వరంగల్ చుట్టుపక్కల గ్రామాలలో బావులలో నీటి ఎద్దడి ఏర్పడింది. ఈ పరిస్థితి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారు. ఇప్పుడు తాగునీటి సమస్య కూడా తలెత్తింది. ఈ ప్రాంతంలో ఎండలు మండిపోతున్నాయి. ఈ పరిస్థితి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే పశువులు నీరు లేక మృత్యువాత పడుతున్నాయి. ఈ పరిస్థితి వల్ల పశువులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి

భూసంస్కరణల అమలులో జాప్యం

న్యూఢిల్లి, మార్చి 30

దేశంలో 17 రాష్ట్రాలలో యే గరిష్ట పరిమితి చట్టాలను పునర్నిర్ణయించినప్పటికీ, న్యాయ స్థానాల జోక్యం కారణంగా వాటి అమలులో ఎన్నో ఆటంకాలు ఎదురవుతున్నట్లు యు. ఎన్. ఐ. నివేదిక పేర్కొంది.

కేంద్రానికి అందిన అధికార నివేదికలనుబట్టి భూస్వాములు 0.84 లక్షల రికార్డులను తారుమారు చేసి వాటిలో తమకు ఎంత భూమి వున్నదీ ఆ భూములు ఎంతనాణ్యమైనవి తెలియచేయాలని 4 నెలల గడువును నిర్దేశించగా, 2.16 లక్షల ఎకరాలు అనధికారంగా వున్నట్లు తేలింది.

ఇటీవల రాష్ట్రాలు 62 వేల ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నాయి. అర్హులైన వ్యక్తులకు యిప్పటికప్పుడే 20 వేల ఎకరాల భూమి పంపకం చెయ్యగలిగింది.

రాష్ట్రాలలో గరిష్ట పరిమితి చట్టాలను సవరించడానికి కోరుతూ అప్పీలు చెయ్యడానికి అవకాశం వున్నప్పటికీ, సంస్కరణలు అమలు జరిపే ప్రధాన పాత్రలో తమ కోర్కెలను పరిష్కరించవలసిందిగా కోరేందుకు అవకాశం వున్నప్పటికీ, అజనవు భూములను సాధీనం చేసుకోడం దీర్ఘకాలపు సమస్యగా రాష్ట్రాలు భావిస్తున్నాయి.

గరిష్ట పరిమితి చట్టం ఆంధ్రప్రదేశ్‌లో ఇనవరి 1వ తేదీన అమలులోకి వచ్చింది.

హర్యానా: సమగ్రమైన ఇరిగేషన్ సౌకర్యాలు వుంటే, ఏడాదికి రెండు పంటలు పండే భూమి అయితే అయిదుగురు మంది గల కుటుంబానికి 7½ హెక్టార్లను గరిష్ట పరిమితిగా నిర్ణయించారు. ఒక పంట పండే భూమి అయితే 10.9 హెక్టార్లను పరిమితిగా నిర్ణయించారు.

పశ్చిమబంగలో సహా ఒక కుటుంబం పట్టి జిల్లాలోనూ 21.8 హెక్టార్లకు మించి భూమి వుంచుకోరాదు. కుటుంబం ప్రతి అదనపు వ్యక్తి కూడా గరిష్ట పరిమితిలో అయిదవ వంతు కలిగి వుండవచ్చు.

హిమాచల్‌ప్రదేశ్: ఇరిగేషన్ సౌకర్యాలుంటే, సంవత్సరానికి రెండుపంటలు పండేచోట్ల అయితే గరిష్ట పరిమితి 18 ఎకరాల భూమిగా నిర్ణయించారు. ఒక పంట పండే భూమి అయితే గరిష్ట పరిమితి 15 ఎకరాలుగా నిర్ణయించారు.

జమ్మూ-కాశ్మీర్: ఇరిగేషన్ సౌకర్యాలుంటే గరిష్ట పరిమితి 9.1 నుంచి 16.8 ఎకరాలవరకు, ఇరిగేషన్ సౌకర్యాలు లేకపోతే 14.4 నుంచి 28.2 ఎకరాలవరకు.

కర్నాటక: సమగ్రమైన ఇరిగేషన్ సౌకర్యాలున్న భూమికి 13 ఎకరాలను గరిష్ట పరిమితిగా నిర్ణయించారు. ఇది అయిదుగురు సభ్యులుగల కుటుంబానికి కనిష్టమైంది. సంవత్సరానికి ఒక పంట మాత్రమేవండే ఇరిగేషన్ సౌకర్యాలుగల భూమికి 15 నుంచి 20 ఎకరాలమేరకు గరిష్ట పరిమితి నిర్ణయించారు.

మెట్ట భూముల గరిష్ట పరిమితి 54 ఎకరాలు.

కేరళ: ఒకే వ్యక్తిగల కుటుంబానికి 6 నుంచి 7 ఎకరాల మేరకు గరిష్ట పరిమితి ఇచ్చారు. నలుగురు సభ్యులుగల కుటుంబానికి 12 నుంచి 15 ఎకరాలు. అయిదుగురు నుంచి 12 మంది వరకు గల కుటుంబాలకు 12 నుంచి 20 ఎకరాలు.

ఒరిస్సా: అయిదుగురు సభ్యులుగల కుటుంబానికి ఇరిగేషన్ సౌకర్యాలుంటే 10 ఎకరాలు గరిష్ట పరిమితి, ఒక పంట పండే భూమి అయితే 15 ఎకరాలు.

ఆంధ్రప్రదేశ్: రెండు పంటలు పండే మాగాణి అయితే అయిదుగురు లేక అంతకు మిక్కిలి సభ్యులు గల కుటుంబానికి 10 నుంచి 18 ఎకరాల మేరకు గరిష్ట పరిమితి నిర్ణయించారు.

రెండుపంటలు పండేది కాక ఇతర రకం మాగాణికి 15 నుంచి 27 ఎకరాల మేరకు గరిష్ట పరిమితి నిర్ణయించారు. మెట్ట భూమిపై గరిష్ట పరిమితి 35 నుంచి 54 ఎకరాలు. కుటుంబంలోని ప్రతి అదనపు వ్యక్తికి గరిష్టపరిమితిలో అయిదవ వంతును అనుమతిస్తారు.

బీహార్: సమగ్రమైన ఇరిగేషన్ సౌకర్యాలుండి రెండు పంటలు పండే భూమికి గరిష్ట పరిమితి 15 ఎకరాలు. పై రకపు ఇరిగేషన్ సౌకర్యాలున్న భూమిపై గరిష్ట పరిమితి 18 ఎకరాలు.

గరీబీహఠావో అంటే...

కొరంగల్, మార్చి 30

లక్షలాది సామాన్య ప్రజల ప్రాథమిక సమస్యల అవసరాలు తీరనప్పుడే దేశంలో జీవన్మరణ సమస్యగా మారిన కార్యక్రమాలకు కాంచనం అర్థం వుంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. జయరామన్ వేడికపడ్డారు.

మహబూబాబాద్ పట్టణంలో జరుగుతున్న బహిరంగ సభలో ప్రసంగిస్తూ "పేదరికాన్ని తొలగించే మార్గంలో అనుసరించే విధానపరమైన ప్రాధాన్యతల ప్రజల సమస్యల అవసరాలు తీర్చగలదన్నారు.

"గరీబీ హఠావో" నినాదాన్ని వస్తూనిస్తూ నినాదాలే సరిపోవు పాదించడగలిగితే అమలుపరచవలసిన వుంటవన్నారు.

ఈ నినాదాలు గ్రామీణ ప్రాంతాల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత యివ్వడంలేనప్పుడు "గరీబీ హఠావో" నినాదం ముఖ్య సమస్యపై దృష్టిని కేంద్రీకరించకుండా చేయగలదనిపిస్తుందన్నారు.

ఐదు డాలర్ల కొత్త బానిస బాలుండు

లండన్, మార్చి 30

శ్రీలంకలోని తేయాకుతోటల కార్మికుల పిల్లలను ఇయ్యడానికి తల్లిదండ్రులు తమ్ముడు మేల్జాతికి దాసులుగా అమ్ముకున్నట్లు తేలిందే చెప్పు వృత్తిక తెలియచేసింది.

కామ గత నెలలో కొలంబోలో రు. 40 కు ఒక బ్రహ్మచారి కొన్నట్లు 'టైమ్' పత్రిక అందోళన వ్యక్తపరచి తెలియజేశారు.

శ్రీలంక తేయాకు, రబ్బరు తోటలలో పనిచేసే తమిళ కార్మికులు తమకి పాలకు కాళ్లలేక వంటలకు పశువులను పాలిచేలాగా అమ్మివేస్తున్నారని, వారిలో కొన్ని రాజా అనే బ్రహ్మచారుడు ఒకడని ఆయన తెలిపాడు.

ప్రపంచంలో దాసవ్యవస్థ కొనసాగుతూ మలవైన వని అని ఆ విలేకరి రాశాడు.

అగ్రి ప్రమాదంపై దర్యాప్ కమిటీ

హైదరాబాదు, మార్చి 30

ఉస్మానియా యూనివర్శిటీ పశువులలోని అగ్రికల్చర్ కాలేజీ భవనంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద తమకపై దర్యాప్తుకు ప్రొఫెసర్ శ్రీ జానకి మోహన్ రెడ్డి నేతృత్వం వహించిన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. లాఫెల్లీ అధిపతి శ్రీ శివవుద్దీన్ నాయకత్వాన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ రెడ్డి నేడు పత్రిక కమిటీ సమావేశంలో తెలిపారు.

అంతే కమిటీ విచారణ సమస్యలకు గడువు నిర్ణయించలేదు.

కాశ్మీర్‌లో అవినీతి నిరోధక చర్యలు

శ్రీనగర్, మార్చి 30

తమ ప్రభుత్వం చేపట్టబోయే అవినీతి నిరోధక తర్వాత్లో భాగంగా రాజకీయ నాయకులపై సహా ప్రభుత్వ అధికారులు అన్నిటిపై దర్యాప్తు జరపడానికి కమిషనరును నియమించడం జరుగుతుందని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా వెడికడ్డ విలేకరులతో అన్నారు. తన కేబినెట్ వ్యక్తిగత కక్షలేకపోతే, పనాంలోని అన్ని శాఖల్లోనూ అవినీతిని నిర్మూలించడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.

పాలనా యంత్రాంగం పరిశుభ్రంగా వుంటే తప్ప తమ దీర్ఘకాల లక్ష్యాలను సాధించడం కష్టంకాబట్టి అవినీతి నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

అధిక లాభార్జన, బ్లాక్‌మార్కెటింగ్ నిర్మూలనకు తర్వాతగా ప్రస్తావిస్తూ పౌర సరఫరాల వ్యవహారాలను చూసుకోవడానికి కేంద్ర సంస్థను ఏర్పాటు చేయడం తమ వద్దనున్న ఎలా ప్రతిపాదనలో ఒకటని ఆయన అన్నారు.

శ్రీనగర్, జమ్మూ రెండుచోట్లా రెండు నియంత్రణ యంత్రాలను ఏర్పాటు చేస్తామని ఇవి రెండూ కూడా స్వతంత్రంగా పని చేస్తాయని తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పట్ల అధ్యాస్తంగా వున్నదని అన్నారు. అదాయానికి మధ్య వ్యత్యాసం ప్రతి ఏడూ ఎక్కువగా పెరిగిపోతున్నదని, యీ పరిస్థితిని పరిశీలించడానికి ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమిస్తుందని కేంద్ర మాజీ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావుతో సహా నలుగురు ఆర్థికశాస్త్ర ప్రవీణులు ఈ విషయంలో సహకారం అందిస్తామన్నారు. పేద అట్టడుగు వర్గాల ప్రజల అవసరాలు తీర్చ గలదన్నారు.

మంత్రులకు రైతు సంఘం మెమొరాండం

హైదరాబాద్, మార్చి 30

మహబూబ్‌నగర్ జిల్లా రైతు సంఘ ప్రతినిధి వర్గం నేడు రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు మహేంద్రనాథ్, జక్కిన మల్లారావు, రాజారాం, మల్లారెడ్డి తమ కలుసుకొని, జిల్లాలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అప్పజెప్పి మెమొరాండం సమర్పించారు.

ఆంధ్రాలో జాబూరా నాయుమార్ దొరాస్థానాలో మార్కెటింగ్ యార్డు నిర్మించే విషయమై అప్పుకోరక రాష్ట్రప్రభుత్వానికి ఇప్పటికే పంపిన విన్నపాలను ఎలిమినేటు చేయాలని మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌కు సమర్పించిన మెమొరాండంలో తెలిపారు. ఆంధ్రాలో జాబూరాలో సహకార రంగంలో నిర్మించిన ఫ్యాక్టరీ నిర్మించాలని సహకార మంత్రి శ్రీ జక్కిన మల్లారావుకు సమర్పించిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని తెలిపారు.

రాజోలిబండ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు సమస్యలను పరించి మెజర్ మెంట్ టాక్స్ బాకీ పన్ను, తక్కువ నీటి అందుబాటులో రెవెన్యూ మంత్రి శ్రీ జక్కా రెడ్డికి సమర్పించిన మెమొరాండంలో కోరారు. మంత్రులు మూగ్గురు ఈ విషయాలను పరిశీలించి త్వరలో నిర్ణయాలు చేయగలమని హామీ యిచ్చారు.

శ్రీ రాజారాం మరణించిన వర్గం కలవగా 1974 సంవత్సరంలో వ్యవసాయ కమిషనర్ బి. సి. సి. నున్నారని రైతు సంఘాల రైతులు తెలిపారు. కార్యదర్శి శ్రీ కె. గోపాలరావు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ లింగారెడ్డి ఉన్నారు.

అజంతా కళాఖండాల పునఃసృష్టికి అవిరళ కృషి

పూనా, మార్చి 30

58 సంవత్సరాల క్రితం అజంతా ఇరవై చిత్రాలను భద్రపరచడానికి నిజాం ప్రభుత్వం చేపట్టిన తర్వాత ఇప్పుడు తమ పనిని తయారయ్యాయి.

అజంతా చిత్రాలను శాస్త్రీయంగా భద్రపరిచేందుకు కృషి చేస్తున్న పూనా వస్తు పరిశోధక సంస్థలకు ఇప్పుడు తమ పరిశోధనకు విస్తృతమైన పరిధులు దొరకనంగా చిక్కులో పడ్డారు.

అజంతా ఇటలీనుండి విస్తరించిన వినోదాలా మోనోసిలికాన్ రబ్బరుతో అచ్చులపై పెయింటింగ్ తీర్చుచేస్తూనే అవి పూర్తిపై పొరను తొలగించి పేపరుమాచే ప్రక్రియలో దొమ్మలు దెబ్బతింటాయని అప్పుడాయన నమ్మలేదు.

ఇప్పుడా చిత్రాలపై పొరలు లేకుండా సృష్టించి నవ్యటి మాదిరిగానే ఉంచి రసాయనాలతో గుహలోపలిగోడలను శుభ్రం చేసేందుకు అప్పుడాయన కర్ పర్వేజ్ ఖాన్ ఎంతో దమ్ము పెట్టిస్తోంది. ఈ ప్రక్రియ కొన్నిసంవత్సరాల క్రమంలో జరిగిన పనికి 17 మంది సభ్యులున్న బృందం రోజుకు అర్ధ తరపు మీటరు భాగాన్ని శుభ్రం చేయగలుగుతోంది. ఇప్పటివరకూ 21 శాతం దొమ్మలను స్పష్టంగా కనిపించేట్టు చేయడం సాధ్యమయింది.

కాలాన్ని శుభ్రం చేయడం నిలిచిన ఈ చిత్రాల రంగుమిశ్రమంలో అంతు చిక్కని విశేషాలేమీ లేవని రసాయన విభాగం ఎక్స్‌పర్టు శ్రీ సింగ్ చెప్పారు. రాతిని పండిగోటి తయారు చేసిన యీ అజంతా చిత్రాలు యుగాలతరబడి వుంటాయి. పట్టిసుండ తీసిన ప్లాస్టర్‌లో రాళ్ళ చూర్ణం, ఇసుక, ఉప్పొట్టు, గడ్డి పత్తివాడ కలిపి ఈ రంగులు చేశారు. మొదట బురదలా ఉండే ప్లాస్టరు కొంత పేస్ తర్వాత మన్నంలో గుహగోడలాన్ని మన్నగా చేశారు.

ప్రజాక్షేత్ర కార్యక్రమం సందర్భంగా బయల్పడిన రెండు చిత్రాలు తప్పకుండా ఇట్టి ఈ చిత్రాలు ఎక్కాలంటేనే అచ్చి తంగా నిర్ణయించబోతున్నారు.

ఈ అమూల్య కళా ఖండాల పునఃసృష్టికి కూడా కృషి సాగుతోంది, చిత్రాలను నేరుగా చేసిన కాన్వాస్‌పై ఎక్కించి అదే రంగులు మిశ్రమాన్ని చిత్రించేందుకు 1957 నుండి వరుసగా అజంతా చిత్రకారులు నిర్విరామంగా పని చేస్తున్నారు.

ఇప్పటికి 80 దొమ్మలు పూర్తయ్యాయి. మిగతా 25 చిత్రాలను పునర్ధన్య నిర్వహణం అంతులేని పోరాటం లాటిది దీనికి అచ్చిత్తుగా నే వుణ్యం ఎనలేని సహనం అవసరం దీనికి ఎలా పనిచేస్తున్నదనేది చిత్రకారుడు బి. ఎస్. బాలాంది చెప్పాడు.

ఇలా సృష్టించిన చిత్రాలన్నిటినీ ప్రదర్శనకుంచటం ప్రదర్శిస్తామని, దాని వల్ల పర్యటకులకు అజంతా కళా ఖండాలను చూసే భాగ్యం కలుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమానికి విదేశీ కొరత లేదు. ఎందుకంటే ప్రధాని శ్రీమతి గాంధీ వ్యక్తిగతంగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకున్నారు అని చీఫ్ ఇంజనీర్ పీ.సీ.గుప్తా చెప్పారు. జాతీయ చిహ్నాలను పరిరక్షించేందుకు 1974-75 లో రు. 84 లక్షలు కేటాయించబడింది.

అజంతా గుహలోకి రు. 5 ప్రవేశ, నేరుగా సూర్యకిరణ రాకుండాను, క్రిమి కీటకాలు లోపలికి చేరేందుకు తలుపులు తీసుకోవడం జరిగింది. అజంతా సందర్శకుల సంఖ్య పెరిగింది.

వైఎంకె హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

దం కాక, వారిని సంప్రదించే ఉద్యోగులకు కృషి చేయాలి

మారని గ్రామీణ పాలనావ్యవస్థ

ఈ 27 సంవత్సరాల్లో గ్రామీణ పరిపాలనా వ్యవస్థలో ఎలాంటి మార్పు రాలేదు. ఒకవైపు పెత్తందారీ వర్గాలు అంతకు పాగుతున్నాయి దారిద్ర్యం హద్దు మీరి పోవడం సుస్థిరంగా తిష్టవేసినవారి అడ్డు అదుపు అవుపు లేకుండా అడుగుతోంది. పనంచారి విధానం రద్దుకావడంలేదు ఈ పూర్వపు పెత్తందారీ పద్ధతి అంతం చేయనిదే గత అనాగరికం గ్రామాల్లో అర్హులైన అధికారులను నియమించాలి వారికి తగిన శిక్షణ ఇవ్వాలి.

తెలంగాణా ప్రాంతంలో కిస్తు చెల్లి పే రసీదులివ్వడం పద్ధతి ఇంకా ఉంది. కేవలం ఒకటిరెండు ఇస్తారు. దానిమీద డబ్బు గురించి కిస్తుగానూ తుపాకులు ఇస్తారు. గ్రామ రికార్డులలో కూడా అవకతవకలనవి లేవని అన్నీ పెట్టి వింపుకున్నారు. అలాగే ప్రజలకు పనిలేక అరిసిన తర్వాత రికార్డులు తయారు చేయాలి. అంతేకాక సంస్కరించాలి.

బ్రహ్మయోల పనులలో అత్రను పద్ధతులు

కొయ్యా బ్రహ్మయోల పనుళ్ళలో అధికార్ల పద్ధతుల అక్రమంగా ఉన్నాయి రైతులు నష్టాన్ను అమ్ముకోవిన్నకుండా చేశారు అక్రమ పద్ధతులు జరుగకుండా సరికాదు.

కిస్తుకు సంబంధించి ముందు డిమాండ్ నోటీసులు, ఆపు నోటీసులు యివ్వడం లేదు. నంబికాగాను బ్రహ్మయోల ఈనుద్యమ మార్కెట్ కు వెళ్ళున్న వాన్నాన్ని మధ్యలో అడ్డంకొట్టి తన్నుతే చేశారు. ఈ దాడులకు అంతం లేదా? ఇలా ఇలా కొనసాగిస్తిందేనా?

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకాలో 1969 తుపానులో మునిగిన తక్కువ ఇకాయిలు వసూళ్ళు పెట్టి విద్యుత్ బావులపద్ద పూజలు లాక్కుపోయారు రివెన్యూ ఇకాయిలు వసూళ్ళకు పూజలు తీసుకుపోయే అధికారం వారికెవరిచ్చారు ప్రభుత్వం యీవిషయంలో జోక్యంచేసుకుని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి.

అప్రతిష్ట పాలౌతున్న సహకారరంగం

కొనాడుపడ్డ సహకారరంగం ఆ పేరిటనిధులు దుర్వినియోగానికి అవకాశమనుంది సహకార ఉద్యమం అప్రతిష్ట పాలవుతోంది. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో లక్షల, కోట్ల రూపాయలు స్వాహా చేయడం జరుగుతున్నాయి. దసరం కాజేసే అలోచనే అక్కడ సహజంగా అయింది. ఎందువల్ల ఇలా అయిపోతోంది? ఎట్లా జరుగుతోంది? దీన్ని వారికిలించి తగు చర్యలు తీసుకుని సహకార ఉద్యమం ప్రతిష్టను పునః ప్రతిష్ఠించాలి

కేంద్ర విశ్వవిద్యాలయం

పశ్చిమార్థ వరకం అమలులో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం. హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని ఎక్కడ అనేదీ తెలియడం లేదు. పంచాయితీ సమితులనుకడలడం, పాలించి పనకపోతే ఇంకా జాప్యం తప్పదు జూన్ నుండి మొదలయ్యే విద్యా సంవత్సరంలో అద్దె భవనంలో నయినాసరే అన్నిచూర్యులు ప్రారంభించాలి

అంతకుముందు జనసంఘ నాయకులు శ్రీ జాఫాడి యుగనారాయణ తర్వాత ప్రారంభిస్తూ పోలీసులతో అవినీతి నిర్మూలించేందుకుగాను జారి వేతనాలను పెంచాలని అన్నారు.

శ్రీ సి. రాజగోపాలాచారి ప్రసంగిస్తూ తుంగభద్ర గురుకుల విద్యాలయాన్ని ఇంతవరకు పూర్తి యిన ఇంకా అందోళన వ్యక్తంచేశారు

శ్రీ ఎస్. రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంగా వుందని అన్నారు.

శ్రీ కె. రోశయ్య మాట్లాడుతూ 1975-76 లో విజయవాడ, ఏలూరు, గుంటూరులలో అదనపు జిల్లాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

పురిపండాల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైతే రైతులు తమ భూములు యివ్వడానికి సిద్ధంగావున్నారని శ్రీ ప్రకాశ తెలియజేశారు చెప్పారు

చేనేత సహకార రంగంలో అవినీతిపై జ్యుడిషియల్ విచారణకు కమిటీని నియమించాలని అన్నారు.

మంత్రి సమాధానం

వాగాడ్డుసహకార సంఘం కార్యాలయం 124 మైలు రాయి పోడిగించి కలిగిరి పొదిలి దర్శి, కంభాలపాడు తరగు కృష్ణా జిల్లాలు తీసుకుపోతే దాగుంటుందని ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి తన్నుకు సమాధానం చెప్పుతూ అన్నారు.

సమగ్ర కార్యాలయ పొడిగించటానికిగాను కాలాన్ని డిజైనింగ్ మార్చే విషయాన్ని గురించి విస్తృతమైన అభిప్రాయాలు తీసుకుంటున్నామని సూచనప్రాయంగా తెలియజేశారు.

నాలుగు రోజులలో ఢిల్లీ వెళ్ళనున్న ముఖ్యమంత్రి ప్రత్తిపాగాను నిల్వల సమస్యపై కేంద్ర మంత్రులతో సంప్రదించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ధాన్యం రవాణాను అడ్డుకునే చోటుకు మూడు కాలం చెక్ పోస్టులున్నట్లు తనకు తెలియదని, అలా జరుగుతుంటే ఒకే చెక్ పోస్టు వుండేటట్లు చూస్తామని అన్నారు.

చేరళ ముసాయిదాలో దురదృష్టకర పరిణామాలు

రిజర్వేషన్ అధ్యక్షుని వాఖ్య

కొచ్చిన్, మార్చి 30

గత రెండు రోజులుగా కేరళ ముస్లిం లీగులో సంభవించిన పరిణామాలు దురదృష్టకరమైనవని ముస్లింలీగ్ అధ్యక్షులు శ్రీ ఇబ్రాహీం సులేమాన్ సేఠ్ తెలిపారు అన్నారు.

నిన్న అసమ్మతి వర్గీయులైన 8 గురు కాంగ్రెస్ పక్షాలను సమర్థించినట్లు ఎకరు జరిగిన పత్రికాగోష్ఠికి అయన హాజరు గాలేదు నేడు అయన ఎర్రకా లేకుండా లతో మాట్లాడుతూ ఈ పరిణామాలు మాటలో చెప్పలేనంతగా బాధకల్గించాయని అన్నారు.

ఇప్పటికైనా సాక్షి పార్టీ నాయకత్వం పాత్ర ప్రయోజనాలు ప్రధానమనే అంశాన్ని గుర్తించగలదని ఆశిస్తాను అన్నారు.

అసమ్మతివర్గీయులు అచ్చుతమీనన్ మంత్రివర్గానికి తొలగింపును ఆపుచేసి రంచుట తీసుకొన్న నిర్ణయంపై తప్పుపడడానికి ఆయన నిరాకరించారు.

అదేవేళ కేరళ లీగు భవిష్యత్ రాజకీయ పొత్తును గురించి విలేకరులు వారాల్లోనూ ప్రశ్నించడం జరుగుతుందని అన్నారు.

ముస్లింలీగు జాతీయ కమిటీ మేరకు సమావేశమయి దేశరాజకీయ పరిస్థితి, ఎన్నికలు రెండు కేరళలో ఇటీవల జరిగిన సమీక్షిస్తుందని తెలిపారు.

ఉస్మానియాకు రూ. 81 లక్షల లోటు బడ్జెట్

హైదరాబాద్, మార్చి 30

ఉస్మానియా యూనివర్శిటీకి 1975-76 ఆర్థిక సంవత్సరానికి రు. 80.94 లక్షల లోటు ఏర్పడుతుంది.

ఈ విషయం నేడు పెనెక సమావేశంలో ప్రవేశపెట్టబడిన బడ్జెట్ అంతరాయాన్ని తెలుస్తుంది

యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డా. కె. వి. మధ్యారావు బడ్జెట్‌ను సమర్పిస్తూ 1975-76 ఆర్థిక సంవత్సరం యూనివర్శిటీ ఆదాయం రు. 314.65 కాగా వ్యయం రు. 381.5 లక్షలు అంచనా వేయడమైనట్లు తెలిపారు.

నగరంలో నేటి సినిమాలు

శ్రీనివాస్	రామాంజనేయ యుద్ధం
శ్రీ సరస్వతి	తమిళ . సంస్కారం
రాజమహల్	దేవుడు చేసిన పెళ్ళి
శ్రీ మాధురి	పుటింటిగౌరవం
కోహినూర్	జహాలాఇన్వాన్
సుర్గాకలామందిర్	తాతాయకుని కత
అందకార్	యోగి కృష్ణ
శ్రీరామా	దబ్బుకోసంధాసోహం
శిల్పకళ	దొరా దొరా దొరా
మేనక	వసంతవిహారిణి
శ్రీ కనకదుర్గ	రహస్యఖైదీ
విజయలక్ష్మి	బంగారుతల్లి
వీనస్	పుట్టింటిగౌరవం
లక్ష్మి టాకీస్	భాగ్యవంతుడు
అప్సర	చిన్నవాటి కలలు
హిందీ	అడవిలో అన్యాయం
నవరంగ	కలిగిలేంద
శ్రీ రామామహాల్	మన్నెవరిసిన్
వెంకటేశ్వర	కిడ్నాపర్
సుర్గామహాల్	దసరాబుల్లోడు
మోహన్ టాకీస్	అభిమానవతి

మీ స్వంత నీటి సరఫరా యూనిట్ ఉండడము ఉత్తమం!

మునిసిపాలిటీతో పనే లేదు.

దిన దినానికి నీళ్ళు దొరకడం కష్టమయి పోతుంది మునిసిపాలిటీ వారిని నిందించి లాభము లేదు. వాస్తవ దీప్‌వెల్ షాలోవెల్ పంపులు బోరింగ్ ట్యూబ్ లేక మామూలుగ తెలిసియున్న బావులలో అమర్చుకోండి. మా ఆటోమాటిక్ సిస్టమ్ ద్వారా, మంచి ప్రెషర్ క్రింద 24 గంటలు మీకు చల్లని శుద్ధమైన నీళ్ళు లభిస్తాయి. ఇంటిపైన టాంకు అవసరము లేదు.
180 అడుగుల లోతునుండి 120 అడుగుల ఎత్తువరకు మీరు నీళ్ళు పైకి తేగలరు నీళ్ళు జీవనావసరములలో ఒకటి. ఆనందమయ జీవితానికి సమృద్ధిగ నీళ్ళు మీకు నిళ్ళ యంగ దొరక గలవని మేము హామీ ఇస్తాము!
మీ నీళ్ళ సమస్యలన్ని మాతో చెప్పండి.



Wasp
PUMPS FOR EVERY PURPOSE
(FORMERLY MYERS)

వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రై. లి.

పోస్టుబాక్సు నెం. 1514 2670/74 భావమండిరోడ్, సికింద్రాబాదు-500 003, ఎ. పి. ఫోన్: 73889.

Dataram 111-B

ఫార్మాజా కిడాకారులకు చైనా ఆహ్వానం

పెకింగ్, మార్చి 30

పెకింగ్‌లో పెకింగ్‌నుండి ప్రాంతీయ యువజన చైనా టేబుల్ టెన్నిస్ పోటీలో పాల్గొనవలసిందిగా ఫార్మాజా టేబుల్ టెన్నిస్ జట్టుకు ఆహ్వానం పంపింది.

గుజరాత్ యూనివర్శిటీ

వైస్ ఛాన్సలర్ నిర్బంధం

అహ్మదాబాద్, మార్చి 30

నిన్న యిక్కడ జరిగిన గుజరాత్ యూనివర్శిటీ కోడు సమావేశానంతరం విద్యార్థి నాయకులు కొందరు గుజరాత్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ శ్రీ తిక్కర్ భాయ్ పటేల్‌ను ఆయన గదిలోనే నిర్బంధించారు.

అనంతరం అయన పోలీసుల రక్షణలో ఇంటికి వెళ్ళారు. అయన తన గదిలోనుండి బయటకు వచ్చేటప్పుడు పత్రికలవారితో మాట్లాడుతూ తన తరపున కొందరు విద్యార్థులు కొట్టారని చెప్పారు.

శ్రీవ్ వంకటేశ్వరం మధ్య యూనివర్శిటీ కోర్టు సమావేశాన్ని వాయిదా వేయడంతో యీ గొడవ ప్రారంభమైంది

హర్జాద్ దేశాయ్‌పై వచ్చిన అవినీతి ఆరోపణల విచారణ కమిటీలో తమకు కూడా సానిధ్యం ఇవ్వాలన్న విద్యార్థుల, ఉపాధ్యాయుల డిమాండ్‌ను వైస్ చాన్సలర్ తిరస్కరించడంతో సమావేశంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

వాడియా కెమ్మాలజీ యన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ దేశాయి యూనివర్శిటీ కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా వుండేందుకు వైస్ చాన్సలర్ వ్యక్తిగతంగా శ్రద్ధ చూపకపోవడం సమావేశంలో టీచర్ ప్రతినిధి ఏమ్ వుం దాడు.

దేశాయ్‌పై ఆరోపణల విచారణకు వైస్ చాన్సలర్ అంగీకరించినప్పటికీ, కమిటీలో విద్యార్థి ఉపాధ్యాయ ప్రాతినిధ్యాన్ని తిరస్కరించారు.

వదవ తరగతి పరీక్షలు ప్రారంభం

విజయవాడ, మార్చి 30

వదవ తరగతి బోర్డు పరీక్షలు నిన్న ఉదయంనుండి ప్రారంభమయ్యాయి. కృష్ణా జిల్లాలో ఈ పరీక్షల నిర్వహణకు 103 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. ఏ. ముత్యాలు తెలిపారు. పరీక్షలలో కాపీ జరగకుండా చూడడానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌ను జిల్లా అంతా తిరుగుతుంది. ప్రతి సెంటర్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 10తో ముగుస్తాయి.

కేంద్రఆర్థిక మంత్రికి శ్రీఎం.జి.ఆర్. విజ్ఞప్తి

ఫిలిం పరిశ్రమపై ఎక్సైజ్ పన్నుల పునఃపరిశీలనకై

మద్రాసు, మార్చి 30

బడ్జెట్‌లో ఫిలిం పరిశ్రమపై విధించిన ఎక్సైజ్ పన్నులను పునః పరిశీలించవలసిందిగా అన్నా డి. యం. కె. నాయకులు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నిన్న కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మధ్రాహ్మణ్యానికి విజ్ఞప్తి చేశారు.

మూకన చిత్రాలపై ఎక్సైజు డ్యూటీ పెంపు, పాత చిత్రాలకు రాయితీ ఉపసంహరణలాంటి పన్నులు ప్రాంతీయ భాషా చిత్రాలను దెబ్బతీస్తాయని ఆయన ఆర్థిక మంత్రికి సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నారు.

అన్నా డి. యం. కె. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వంగిరి కె. మహేశ్వర్ యీ మెమొరాండాన్ని సమర్పించారు.

వర్షాభావ పరిస్థితి

న్యూఢిల్లి, మార్చి 30

ఢిల్లీ పాకశాలలో కనీసం పాకశాలలో 40 మంది, తరువాతి 10 మంది మాత్రమే విద్యార్థులు కాలాలని ప్రాథమిక పాకశాల విద్యార్థులు కోరుకున్నారు. అందుకు అనుగుణమైన పాఠ్యాంశాలు తయారుచేయబడ్డాయి

ప్రాథమిక పాకశాలలు నడిపే ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, కంటోన్మెంట్ బోర్డు, ఆంధ్ర ప్రాథమిక సంస్థలు అందుకు అంగీకరించాయని చీఫ్ ఎగ్జిక్యూటివ్ కొత్త అధి శ్రీ రాధారమణ్ నిన్న పత్రికల వారికి చెప్పారు.

ఈ విషయమై ప్రాథమిక పాకశాలల అధికారులకు సూచన లివ్వబడ్డాయని ఆయన అన్నారు.

సిండికెట్ పలంటీర్ అరెస్టు

అహ్మదాబాద్, మార్చి 30

నిండిపోయిన వంటిందిరిగ 153 మంది వలంటీర్లను వేడికడ్డ అరెస్టుచేశారు.

శాసనసభకు రక్షణ

[illegible] దావాంగ్ సైనికులు

[illegible] 7.17 [illegible] యం [illegible] జుహాళ గోపికొండ [illegible] విమానాల సేవ [illegible] ఎక్కడికి [illegible] అమె [illegible] మీద [illegible]

[illegible] తిరిగివచ్చిన [illegible] దావాంగ్ [illegible] ఇమ్మనేని [illegible] ఇమ్మనేని [illegible] ఇమ్మనేని